సమయంలో జన్మించారు. బ్రాహ్మణుల జన్మ ఘడియ అంటే వేళ శుభమైనది కదా! భాగ్యదశ కూడా శుభమైనది. సంబంధం కూడా శుభమైనది. సంకల్పం, కర్మ కూడా శుభమైనది. అందువలన బ్రాహ్మణాత్మలకి సాకారంలో ఏమిటి, కలలో కూడా అశుభం నామమాత్రంగా కూడా ఉండదు. ఈవిధమైన శుభచింతక ఆత్మలు కదా! విశేషంగా స్మృతిదినోత్సవానికి వచ్చారు. స్మృతిదినోత్సవం అంటే సమర్థదినోత్సవం కనుక విశేషంగా సమర్థ ఆత్మలు వచ్చారు కదా! బాప్‌దాదా కూడా సదా సమర్థ ఆత్మలు సమర్థ దినోత్సవం జరుపుకోవటానికి వచ్చారు అంటున్నారు. సమర్థుడైన బాప్‌దాదా సమర్థ పిల్లలకి సదా స్వాగతం చెప్తున్నారు. అర్థమైందా! మంచిది.

సదా స్వచింతన యొక్క ఆత్మిక నషాలో ఉండేవారికి, శుభచింతన యొక్క ఖజానా ద్వారా సంపన్నంగా ఉండేవారికి, శుభచింతకులుగా అయ్యి సర్వాత్మలని ఎగిరింపచేసేవారికి, సదా బాబా సమానంగా దాత, వరదాతగా అయ్యి సర్వులను శక్తిశాలిగా చేసేవారికి, ఇలా సమర్థవంతమైన మరియు సమాన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## స్మృతి దినోత్సవంలో అవ్యక్త బాప్‌దాదా యొక్క అమూల్యమహావాక్యాలు ..... 18-1-85

సర్వసమర్థ శివబాబా తన పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈ సమర్థదినోత్సవంలో సమర్థ బాబా తన యొక్క సమర్థ పిల్లలను చూస్తున్నారు. ఈరోజు విశేషంగా బ్రహ్మబాబా ద్వారా విశేష పిల్లలకు సమర్థత యొక్క వరదానం అర్పితం చేసిన రోజు. ఈరోజు బాప్‌దాదా తన శక్తిసేనను విశ్వ వేదిక పైకి తీసుకువస్తూ సాకార రూపంలో శివశక్తులుగా ప్రత్యక్షరూపంలో పాత్ర అభినయించే రోజు. శక్తుల ద్వారా శివబాబా ప్రత్యక్షం అయ్యి స్వయం గుప్తరూపంలో పాత్రను అభినయిస్తూ ఉంటారు. శక్తులను ప్రత్యక్షరూపంలో విశ్వం ముందు విజయీగా ప్రత్యక్షం చేస్తున్నారు. ఈరోజు పిల్లలకు బాప్‌దాదా ద్వారా సమానభవ అనే వరదానం లభించే రోజు. ఈ రోజు విశేషంగా స్నేహి పిల్లలను స్నేహస్వరూపంతో నయనాలలో ఇముడ్చుకునే రోజు. ఈ రోజు బాప్‌దాదా విశేషంగా సమర్థవంతమైన మరియు స్నేహి పిల్లలకు మధుర కలయిక ద్వారా అవినాశి కలయిక యొక్క వరదానం ఇస్తున్నారు. ఈ రోజు అమృతవేళ నుండి నలువైపుల ఉన్న పిల్లలందరి మనస్సు మధుర కలయిక యొక్క మొదటి సంకల్పం, మధురాతి మధురమైన మనస్సు యొక్క పాటలు,విశేషంగా స్నేహం యొక్క అలల రోజు. ఈరోజు అమృతవేళ నుండి అనేక మంది పిల్లల స్నేహమనే ముత్యాల మాలలు, ప్రతి రత్నం మధ్యలో బాబా, మధురమైన బాబా అనే మాట మెరుస్తూ కనిపిస్తుంది. ఇలా ఎన్ని మాలలు ఉండి ఉంటాయి!ఈ పాత ప్రపంచంలో అయితే అష్టరత్నాల మాల అంటారు కానీ బాప్‌దాదా దగ్గర అనేక అలౌకికమైన, అతీతమైన అమూల్య రత్నాల మాలలు ఉన్నాయి. ఇటువంటి మాలలు సత్యయుగంలో కూడా ధరించరు. ఈ మాలలు కేవలం బాప్‌దాదాయే ఈ సమయంలో బాప్‌దాదాయే పిల్లల ద్వారా ధరిస్తున్నారు. ఈరోజు అనేక బంధనాలలో ఉన్న గోపికల మనస్సు యొక్క వియోగం మరియు స్నేహ సంపన్న మధురపాట వినే రోజు. బాప్‌దాదా ఇలా సంలగ్నతలో నిమగ్నం అయిన స్నేహి, ప్రియమైన


Created by Universal Document Converter

ఆత్మలకు బదులుగా ఇప్పుడు ప్రత్యక్షతా నగాధా మ్రోగనున్నది అనే శుభవార్త వినిపిస్తున్నారు. ఓ సహజయోగి మరియు కలయిక యొక్క వియోగి పిల్లలూ కొద్ది రోజుల్లో సమాప్తి కానున్నది అని చెప్తున్నారు. సాకార మధుర ఇంటిలో అందరి మధుర కలయిక జరుగుతుంది ఈ శుభరోజులు సమీపంగా రానున్నవి.

ఈరోజు ప్రతి బిడ్డ మనస్సుతో ధృఢ సంకల్పం చేసి సహజ సఫలత యొక్క ప్రత్యక్షఫలం పొందే రోజు. ఈ రోజు ఎంత గొప్పదో విన్నారా? ఇటువంటి ఉన్నతమైన రోజున పిల్లలందరు ఎక్కడ ఉన్నా, దూరంగా ఉన్నా కూడా మనస్సుతో సమీపంగానే ఉన్నారు. బాప్‌దాదా కూడా ప్రతీ బిడ్డకు స్నేహం మరియు బాప్‌దాదాని ప్రత్యక్షం చేసే సేవ యొక్క ఉత్సాహ, ఉల్లాసాలకు బదులుగా స్నేహంతో నిండిన శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఎందుకంటే ఎక్కువ మంది పిల్లల ఆత్మిక సంభాషణలో స్నేహం మరియు సేవలో ఉత్సాహం యొక్క అలలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ప్రతిజ్ఞ మరియు ప్రత్యక్షత రెండు విషయాలు విశేషంగా ఉన్నాయి.వీటిని వింటూ బాప్‌దాదా ఏమి చేస్తారు? వినేవారు ఎంతమంది ఉంటారు! కానీ ఒకే సమయంలో అనేకమంది పిల్లల మనస్సు యొక్క మాట మనోభిరాముడైన బాబా వినగలరు. ప్రతిజ్ఞ చేసేవారికి బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు. కానీ సదా ఈ ప్రతిజ్ఞని అమృతవేళ రివైజ్ చేసుకుంటూ ఉండాలి. ప్రతిజ్ఞ చేసి వదిలేయకూడదు. చేయాల్సిందే, తయారవ్వాల్సిందే. ఈ ఉత్సాహ, ఉల్లాసాలను సదా వెంట ఉంచుకోవాలి. వెనువెంట ఎలా అయితే కర్మ చేస్తూ ట్రాఫిక్ కంట్రోల్ యొక్క విధి ద్వారా స్మృతి శక్తిని పెంచుకోవటంలో సఫలత పొందుతున్నారో, అలాగే కర్మ చేస్తూ స్వయాన్ని పరిశీలించుకునేటందుకు సమయం నిర్ణయించుకోండి. ఆ నిర్ణయించుకున్న సమయం ప్రతిజ్ఞని సఫలతాస్వరూపంగా అయ్యేలా చేస్తుంది. ప్రత్యక్షత యొక్క ఉత్సాహ, ఉల్లాసాలు కలిగిన పిల్లలకు బాప్‌దాదా తన కుడి చేతితో స్నేహమనే కరచాలనం (షేక్‌హ్యాండ్) ఇస్తున్నారు. సదా ప్రియమైన పిల్లల నుండి బాబా సమానంగా అయ్యి ఉత్సాహమనే ధైర్యంతో బాప్‌దాదా యొక్క కోటానుకోట్ల సహాయానికి పాత్రులు అయ్యారు. సుపుత్రులు అంటే పాత్రులు.

మూడవ రకం పిల్లలు రాత్రి, పగలు స్నేహంలో లీనమై ఉంటున్నారు. స్నేహాన్నే సేవ అని భావిస్తున్నారు. మైదానంలోకి రావటం లేదు కానీ నా బాబా,నా బాబా అనే పాట తప్పకుండా పాడుతున్నారు. ఎలా ఉన్నా, ఏవిధంగా ఉన్నా నీవాడినే అంటూ బాబాను కూడా మధురరూపంతో మోహింపచేస్తూ ఉంటారు.ఇటువంటి విశేష స్నేహి ఆత్మలు కూడా ఉన్నారు. ఇటువంటి స్నేహి పిల్లలకు బాప్‌దాదా తప్పకుండా స్నేహం యొక్క బదులు ఇస్తున్నారు కానీ రాజ్యాధికారి అవ్వాలనే ధైర్యాన్ని ఇప్పిస్తారు. రాజ్యంలోకి వచ్చేవారిగా అవ్వాలి. స్నేహంతో ఉండటం మంచిదే. కానీ రాజ్యాధికారి అవ్వాలంటే స్నేహంతో పాటు చదువు యొక్క శక్తి అంటే జ్ఞానం యొక్క శక్తి, సేవాశక్తి కూడా అవసరం. అందువలన ధైర్యంతో ఉండండి. బాబా సహాయం చేస్తారు. స్నేహానికి బదులుగా సహయోగం లభించవలసిందే. ధైర్యంతో, ధ్యాసతో రాజ్యాధికారి అవుతున్నారు కదా! ఈరోజు ఆత్మిక సంభాషణ యొక్క జవాబు విన్నారా? వతనంలో దేశ, విదేశాల పిల్లల మెరుపు చూసారు. విదేశీ పిల్లలు కూడా చివర వచ్చినా వేగంగా ముందుకు వెళ్ళే ఉత్సాహ ఉల్లాసాలతో మొదటి నెంబర్ తీసుకోవాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నారు. వారు స్థూలంగా విదేశం యొక్క లెక్కతో ఎంత దూరంగా ఉంటున్నారో అంత మనస్సులో సమీపంగా ఉంటామని

Created by Universal Document Converter

భావిస్తున్నారు. ఈరోజు కూడా మంచి ఉత్సాహ, ఉల్లాసాలతో ఆత్మిక సంభాషణ చేస్తున్నారు. కొంతమంది పిల్లలు చాలా మధురంగా ఉంటున్నారు. బాబాకి కూడా మధురాతిమధురమైన విషయాలు చెప్తున్నారు. చాలా అమాయకంగా చెప్తారు కానీ చతురమైనవారు. మీరు ప్రతిజ్ఞ చేయండి అంటారు. బాబా ఏమంటారు? సంతోషంగా జీవిస్తూ ఉండండి, ముందుకు వెళ్ళండి అంటారు. విషయాలు చాలా ఉంటాయి ఎన్నని చెప్పను, ఎన్నని వింటారు! కానీ ఆ విషయాలను బాబా చాలా మజాతో మంచిగా చేస్తున్నారు. మంచిది.

సదా స్నేహం మరియు సేవ యొక్క ఉత్సాహ, ఉల్లాసాలలో ఉండేవారికి, సదా సుపుత్రులుగా అయ్యి సర్వ ప్రాప్తులకు పాత్రులుగా అయ్యేవారికి, సదా స్వయం యొక్క కర్మల ద్వారా బాప్‌దాదా యొక్క శ్రేష్ఠ దివ్య కర్మను ప్రత్యక్షం చేసేవారికి, మీ దివ్యజీవితం ద్వారా బ్రహ్మాబాబా యొక్క జీవిత కథను స్పష్టం చేసేవారికి, ఇలా బాప్‌దాదా కు సదా సహయోగి పిల్లలకు సమర్థ బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ఈశ్వరీయ జన్మదినోత్సవం యొక్క స్వర్ణిమ బహుమతి - దివ్యబుద్ధి .......21-1-85

జ్ఞానసాగరుడు, దివ్యబుద్ధి విధాత బాప్‌దాదా తన యొక్క ప్రపంచానికి వెలుగు అయిన పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు విశ్వరచయిత బాబా తన యొక్క ప్రపంచానికి వెలుగైన పిల్లలను చూస్తున్నారు. శ్రేష్ఠాత్మలైన మీరు ప్రపంచానికి వెలుగు అంటే ప్రపంచానికి వెలుగునిచ్చేవారు. స్థూల వెలుగు లేకపోతే ప్రపంచమే లేదు. వెలుగు లేకపోతే అంధకారం కారణంగా ప్రపంచమే లేదు. మీ వెలుగు లేకపోతే ప్రపంచంలో వెలుగే లేదు. మీ వెలుగు కారణంగానే ప్రపంచం ఉంది. కనుక బాప్‌దాదా ఈ విధమైన ప్రపంచానికి వెలుగునిచ్చే పిల్లలను చూస్తున్నారు. ఇటువంటి పిల్లల మహిమ సదా పాడుతున్నారు మరియు పూజిస్తున్నారు. ఇటువంటి పిల్లలే విశ్వరాజ్య భాగ్యానికి అధికారి అవుతారు. బాప్‌దాదా ప్రతి ఒక్క బ్రాహ్మణ బిడ్డకు జన్మ తీసుకుంటూనే విశేష దివ్య జన్మ దినోత్సవానికి రెండు బహుమతులు ఇస్తున్నారు. ప్రపంచంలో మానవాత్మలు మానవాత్మలకు బహుమతులు ఇస్తారు. కానీ బ్రాహ్మణ పిల్లలకు స్వయం బాబా ఈ సంగమయుగంలో దివ్య బహుమతి ఇస్తున్నారు. ఏమి ఇస్తున్నారు? ఒకటి - దివ్యబుద్ధి మరియు రెండవదది - దివ్యనేత్రం అంటే ఆత్మిక వెలుగు. ఈ రెండు బహుమతులు ప్రతి ఒక్క బ్రాహ్మణ బిడ్డకు పుట్టినరోజు యొక్క బహుమతులు. ఈ రెండు బహుమతులను సదా వెంట ఉంచుకుంటూ వీటి ద్వారా సదా సఫలతా స్వరూపులుగా ఉంటున్నారా? దివ్యబుద్ధియే ప్రతి బిడ్డను దివ్య జ్ఞానం, దివ్య స్మృతి, దివ్య ధారణాస్వరూపంగా చేస్తుంది. దివ్యబుద్ధియే ధారణ చేయటానికి విశేష బహుమతి. కనుక దివ్యబుద్ధి సదా ఉండటం అంటే ధారణా స్వరూపం. దివ్యబుద్ధిలో అంటే సత్వ ప్రధాన స్వర్ణిమ బుద్ధిలో కొద్దిగా అయినా రజో, తమో యొక్క ప్రభావం పడితే ధారణాస్వరూపానికి బదులు మాయా ప్రభావంలోకి వచ్చేస్తారు. అందువలన ప్రతి సహజ విషయం కూడా కష్టంగా అనుభవం


Created by Universal Document Converter